చదువుతోనే ఉజ్వల భవిష్యత్

వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి, డిసెంబర్ 21: చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చడం ద్వారా ఉజ్వల భవిష్యత్‌ను పొందవచ్చని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో జాతీయ మ్యాథమెటిక్స్ డేను పురస్కరించుకొని శనివారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ మేధావిగా పేరొందారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి గణితంలో ప్రతిభ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, కరస్పాండెంట్ బీవీ మహర్షి, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, నాయకులు ద్యావనపల్లి రాజారాం, జియా, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో గణిత దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టుల నుంచి 166 అంశాలను తయారు చేసి ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేశారు. కరస్పాండెంట్ రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్

సారంగాపూర్/పెగడపల్లి/గొల్లపల్లి/కొడిమ్యాల/కథలాపూర్/మారుతీనగర్, డిసెంబర్ 21: సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, కథలాపూర్ మండలం పోతారం ప్రాథమిక పాఠశాల, గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ ప్రాథమికోన్నత పాఠశాల, మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, కొడిమ్యాల మోడల్ స్కూల్, పెగడపల్లి మండలం ఐతుపల్లి, నామాపూర్, నంచర్ల, మద్దులపల్లి, లింగాపూర్, పెగడపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. పాఠశాలల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో లక్ష్మీదేవిపల్లిలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఏడీ లక్ష్మీకాంతం, శ్రీధర్, రజిత, సబిత, శారద, కే రజిత, హేమలత, లింగాపూర్‌లో ఎంఈవో సులోచన, ప్రధానోపాధ్యాయులు లలిత, సురేందర్‌రెడ్డి, లక్ష్మీపూర్‌లో ప్రధానోపాధ్యాయుడు పూర్ణచందర్, మాజీ ఎంపీటీసీ లావణ్య-జలపతి, కొడిమ్యాలలో ప్రిన్సిపాల్ శరణ్య, ఉపాధ్యాయులు ప్రమోద, మహేందర్, అనూప్ రెడ్డి, పోతారంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్పర్సన్ శిరీష, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 21: నిత్యం ధ్యానం, యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎస్పీ అశోక్‌కుమార్ పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో శనివారం ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ఎస్పీ అశోక్‌కుమార్ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ధ్యానం, యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధి నిర్వహణలో సమర్థవంతమైన సేవలందిస్తారని తెలిపారు. పోలీసులు యోగా, ధ్యానం జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రఘుచందర్, రాములు, సీఐలు శ్రీనివాస్, రాంనర్సింహారెడ్డి, ఆరీఫ్ అలీఖాన్, వేణుగోపాల్, ఆర్ఐ రామకృష్ణ, వేణు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాదవులంతా ఐక్యంగా ఉండాలి

జగిత్యాల రూరల్, డిసెంబర్ 21: జిల్లాలోని యాదవులంతా ఐక్యంగా ఉండాలని యాదవ సంఘం అడహక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. గుర్రాజ్‌పల్లిలో శనివారం ఆయన యాదవులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గనవేని మల్లేశ్ యాదవ్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా యాదవ సంఘాలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. యాదవ సంఘం అడహక్ కమిటీ మండల ఇన్‌చార్జి మహేశ్, శ్రీనివాస్, మహేశ్, మాజీ సర్పంచ్ జలేందర్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్ష

కథలాపూర్, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని మాస్ట్రో హైస్కూల్, కళాధర పబ్లిక్ స్కూల్‌లో శనివారం మండల స్థాయి మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్ష నిర్వహించారు. మాస్ట్రో పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు 144 మంది విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. సీనియర్ విభాగంలో కథలాపూర్‌కు చెందిన వల్లకొండ రోహిత్, దుంపేటకు చెందిన తీగెల మౌనిక, కథలాపూర్‌కు చెందిన మద్దిరాల వైష్ణవి ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు. జూనియర్ విభాగంలో కథలాపూర్‌కు చెందిన రిక్కల హనిష ప్రథమ స్థానంలో నిలిచింది. రూ. 5 వేల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, గడ్డం భూమారెడ్డి, హెచ్ఎం ఆకుల రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న మాస్ట్రో హైస్కూల్ కరస్పాండెంట్, హెచ్ఎం

యూనిఫామ్స్ పంపిణీ

సారంగాపూర్, డిసెంబర్ 21: పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ అధికారులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లత, కార్యదర్శులు తిరుపతి, నరేశ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు వాసవి, పల్లవి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

గొల్లపల్లి: తహసీల్దార్‌ను అర్జీల వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ సత్యప్రసాద్
- పెగడపల్లిలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సర్వే పరిశీలన

పెగడపల్లి, డిసెంబర్ 21: జిల్లాలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. పెగడపల్లిలో శనివారం చేపట్టిన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తుదారుడి వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, పెగడపల్లి, ఐతుపల్లి గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, కంపోస్టు షెడ్లను కలెక్టర్ పరిశీలించారు. వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని, మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రఘువరన్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఆర్ఐ శ్రీనివాస్, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, మంజుల, కారోబార్లు స్వామి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

గొల్లపల్లి, డిసెంబర్ 21: తహసీల్ కార్యాలయానికి సమస్యలపై వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ వరందన్‌ను కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. గొల్లపల్లి తహసీల్ కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అర్జీలను పరిశీలించారు. హైకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి, మీసేవా దరఖాస్తులను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆర్డీవో మధుసూదన్, డీపీవో రఘువరన్ ఉన్నారు.

సారంగాపూర్: కొల్వాయిలో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా గణిత దినోత్సవం

జగిత్యాల టౌన్/సారంగాపూర్/ వెల్గటూర్, డిసెంబర్ 21: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో శనివారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం నిర్వహించారు. కాగా, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్లో విద్యార్థులకు గణిత ప్రశ్నలతో కూడిన క్విజ్ ఏర్పాటు చేశారు. అనంతరం రామానుజన్ నెంబర్ 1729 ఆకృతిలో విద్యార్థులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామానుజన్, ఉపాధ్యాయులు రజాక్, సత్యనారాయణ, బోనగిరి దేవయ్య, రాజేందర్, జయశ్రీ, కమలాకర్‌రెడ్డి, జుబేర్, శ్రీనివాస్‌రెడ్డి, ఉమేశ్ పాల్గొన్నారు. జగిత్యాలలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని రేచపల్లి, కొల్వాయిలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు కొలిచాల సత్యరాజ్, గంప కిరణ్ కుమార్, సంగనబట్ల సునీల్‌కుమార్, అనురాధ, తాటి రమాదేవి, కేశవేని మౌనిక, బోయినపల్లి చంద్రశేఖర్, వొడ్నాల రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు రాధారాణి, రాజిరెడ్డి, కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భారతి, విజయలక్ష్మి, స్వప్న, రవి, రమాదేవి, కృష్ణారెడ్డి, ప్రశాంత్, నరేశ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలి

మేడిపల్లి, డిసెంబర్ 21: విద్యార్థులు మొబైల్ వాడకం తగ్గించి, చదువుపై దృష్టిసారించాలని సఖీ సెంటర్ జిల్లా అడ్మినిస్ట్రేటర్ లావణ్య, మహిళా సాధికారత జిల్లా కో-ఆర్డినేటర్ అశ్విని సూచించారు. భీమారం మండలం మన్నెగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం వారు మత్తు పదార్థాలు, మొబైల్ వాడకం, మహిళా సాధికారతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సలహాదారు కట్కం రాజేంద్రప్రసాద్, జగిత్యాల జిల్లా గవర్నర్ కటుకం సురేందర్, ఉప గవర్నర్ కైలాస నాగేశ్వర్‌రావు, జగిత్యాల జిల్లా రిజినల్ మేనేజర్ సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, జోనల్ చైర్మన్ కొక్కుల శంకర్, అధ్యక్షుడు లక్ష్మీపతి, కార్యదర్శి హన్మాండ్ల శ్రీనివాస్, ట్రెజరర్ కోయల్‌కార్ అంకూస్, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

కొడిమ్యాల: అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కొడిమ్యాల/కోరుట్ల/మల్యాల, డిసెంబర్ 21: అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో శనివారం నిరసన తెలిపారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు సురేశ్, కృష్ణప్రసాద్, కొండయ్య, నర్సయ్య, వెంకటి, లక్ష్మణ్, దేవదాస్, ప్రేమ్‌కుమార్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు. కొడిమ్యాల మండల కేంద్రంలో మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండలాధ్యక్షుడు కాయిత రాజు, నాయకులు రాజు, సత్యం, మురళి, శేఖర్, గంగరాజు, కరుణాకర్ పాల్గొన్నారు. మల్యాలలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, సతీశ్‌రెడ్డి, ఆనందరెడ్డి, లక్ష్మారెడ్డి, ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, స్వామిరెడ్డి, మారుతీ, మ్యాక లక్ష్మణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, డిసెంబర్ 21: మెట్‌పల్లిలోని శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ద్యావపల్లి రాజారాంకు శనివారం పట్టణ ఉపాధ్యక్షుడు సంకు ఆనంద్-హేమలత దంపతులు రూ.51,116 అందజేశారు.

జిల్లా అధ్యక్షుడిగా గడ్డం రమేశ్

జగిత్యాల, డిసెంబర్ 21: తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ అనుబంధ జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బుగ్గారం మండలం చిన్నపూర్ గ్రామానికి చెందిన గడ్డం రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నం రాజాగౌడ్, జిల్లా కోశాధికారిగా కాసం సంతోష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు గౌడికర్ శ్రీనివాస్, రామడుగు స్వరూప, గోనపల్లి మహేశ్, మద్దెల నర్సయ్య, బొజ్జ ప్రకాశ్, బాలరాజు, మల్లేశం, లక్ష్మణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఈలను విద్యా శాఖలో విలీనం చేయాలి

జగిత్యాల, డిసెంబర్ 21: సమగ్ర శిక్షా ఉద్యోగులను ప్రభుత్వం విద్యా శాఖలో విలీనం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు సీపీఎస్ కృష్ణారావు, టీఎస్ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర సలహాదారు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మ్యాన పవన్‌కుమార్, కోశాధికారి మహేశ్ గౌడ్, సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే చర్యలు

జగిత్యాల, డిసెంబర్ 21: వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ మధుసూదన్ హెచ్చరించారు. పట్టణంలోని ఆర్డీవో చాంబర్‌లో శనివారం వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద నమోదైన కేసుల్లో కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు, మనుమలు విచారణకు హాజరయ్యారు. కాగా, తమ కుమారుల నుంచి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో వృద్ధుల తరపున సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపించారు. కొడుకులు, కోడళ్లకు ఆర్డీవో కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో తఫాజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్ రావు, సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్ఆర్వో కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఈవోల ఐక్యవేదిక జిల్లా కార్యవర్గం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 21: జగిత్యాల రూరల్ మండలం అంబారిపేట రైతువేదిక ఆవరణలో శనివారం ఏఈవోల ఐక్యవేదిక జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బాదవత్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎండీ ఫిర్దోస్, జనరల్ సెక్రెటరీగా శేఖర్, కోశాధికారిగా హరీశ్‌తో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాలి

కోరుట్ల, డిసెంబర్ 21: తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత కుటుంబసభ్యులపై ఉందని ఆర్డీవో జివాకర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌తో పాటు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రాసిన వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాలను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను విస్మరిస్తే 3 నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే వీలుంటుందన్నారు. ఇక్కడ సీఐ సురేశ్ బాబు, ఆర్డీవో కార్యాలయ సూపరింటెండెంట్ రాజమణి, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంత రెడ్డి, పట్టణాధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి రాజయ్య, గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ధర్మపురి, డిసెంబర్ 21: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా విద్యాధికారి రాము సూచించారు. ధర్మపురి పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయంతో పాటు ఫుడ్ ఫెస్టివల్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సీతాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మహేందర్, నరసింహ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు గొల్లపెల్లి గణేశ్, వంశీ, జ్యోతి, బోగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష

జగిత్యాల టౌన్, డిసెంబర్ 21: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అగ్రికల్చర్ ఏవోలు, డీసీవోలు, ఉద్యానవన శాఖ అధికారులతో కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో క్లస్టర్ వారీగా ఆయిల్ పామ్ సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వానకాలం సీజన్ క్రాప్ బుకింగ్ మండలాల వారీగా నమోదు వివరాలను తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో జిల్లాలో క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని సూచించారు. రైతుల ఆధార్ కార్డు లింక్ కూడా పూర్తి చేయాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆపోలో రీచ్ సమీపంలోని ఒక ప్రైవేట్ గర్ల్స్ అండ్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో ఉండి పనిచేయుటకు మహిళా వర్కర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్: 85000 86969, 84640 52969.
NTK-000

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల, డిసెంబర్ 21: జగిత్యాలలోని న్యూ బస్టాండ్ ప్రాంతం, రాంబజార్, పురాణిపేట, ఎల్‌జీ రామ్ లాజ్జీ ఏరియా, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణానగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాకాసంది, సాయిరాంనగర్, కరీంనగర్ రోడ్డు, గోవిందపల్లి, గణేశ్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, శ్రీరాంనగర్, వెంకటాద్రినగర్ ఏరియాలకు ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈఈ రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, పాత బస్టాండ్, విద్యానగర్, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల రోడ్డు, రాజీవ్‌చౌక్, ధర్మపురి బైపాస్ రోడ్, గాయత్రి దేవాలయం ప్రాంతం, గొల్లపల్లి రోడ్, తాతమ్మ గుడి ప్రాంతం, విజయపురి, దయాల్‌నగర్, బైపాస్ రోడ్, సీతారాం నగర్ కాలనీ, శంకులపల్లి, బీరయ్య గుడి ప్రాంతం, కొత్తవాడ, హనుమాన్ వాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్, ఖాజీపురాప్రాంతం, ఉస్మాన్ పురా, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డు ఖాజా చౌరస్తా, శివ వీధి, పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా, విద్యానగర్, మిషన్ కాంపౌండ్, బ్రాహ్మణవాడ, సివిల్ ఆసుపత్రి, తహసీల్ చౌరస్తా, తిప్పన్నపేట్, గోపాల్‌రావుపేట, పెర్కపల్లి గ్రామాలకు ఆదివారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

'బేటీ బచావో-బేటీ పడావో'పై అవగాహన

జగిత్యాల రూరల్, డిసెంబర్ 21: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం మహిళా సాధికారత ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత బృంద సభ్యులు స్వప్న, హేమశ్రీ, ప్రధానోపాధ్యాయురాలు సరోజన, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్ పోటీలు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 21: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో సీఎం కప్ పోటీల్లో భాగంగా శనివారం హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్ పోటీలను జిల్లా క్రీడల అధికారి రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పేటా అధ్యక్షుడు విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్, పీడీలు కృష్ణప్రసాద్, అజయ్, సాగర్, కోటేశ్వర్, వేణు, నాయక్, తిరుమలేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సముచిత గౌరవం ఇవ్వాలి

కోరుట్ల, డిసెంబర్ 21: సమాజంలో పురుషులు మహిళలకు సముచిత గౌరవం ఇవ్వాలని జిల్లా మహిళా సాధికారత సంస్థ కో ఆర్డినేటర్ అశ